నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
27 మే
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## పోస్టల్ బ్యాలెట్ టెన్షన్ :
# చెల్లియో..చెల్లకో..!

**పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటుపై మార్గదర్శకాలు విడుదల**
**అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్లు పోల్**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ల వినియోగం అత్యధికంగా జరిగింది. ఉద్యోగులు అధిక సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నారు. పోస్ట్ బ్యాలెట్ల వినియోగంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే అవి చెల్లుబాటు కావనీ పలువురు చెబుతున్నారు. వీటి లెక్కింపు, చెల్లుబాటు బ్యాలెట్ పేపర్ల కు ఎన్నికల సంఘం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పంపింది. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల పోస్టల్ బ్యాలెట్లు వచ్చినట్లు చెబుతున్నారు. ఎలాంటి బ్యాలెట్. చెల్లుతుంది, ఏది చెల్లదు అనే విషయంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు..

పోస్టల్ బ్యాలెట్ ఈసారి ఎక్కువగా జరిగింది. ఏకంగా నాలుగున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయని చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఈసారి ఎక్కువగా జరిగింది. ఏకంగా నాలుగున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయని చెబుతున్నారు. ఇందులో కూడా అత్యధిక శాతం విపక్ష కూటమికి వెళ్ళాయని ఆ పార్టీలు ధీమాగా ఉన్న నేపథ్యం ఉంది. ఈ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల చెల్లడం మీద కేంద్ర ఎన్నికల సంఘం ఒక నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేసింది. దాని ప్రకారం చూస్తే కనుక కొంత వెసులుబాటుని కల్పించింది. అదే సమయంలో రిటర్నింగ్ అధికారి సంతకం తప్పనిసరి అని స్పష్టం చేసింది. రిటర్నింగ్ అధికారి సీల్ అంటే అధికారిక ముద్ర లేని పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు విషయంలో నెలకొన్న అనిశ్చితిపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. ఆర్వో సీల్ లేకపోయినప్పటికీ పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించవద్దని ఈసీ నిర్దేశించింది. ఆర్వో సీల్ లేకపోయినా ఆర్వో సంతకం ఉంటే ఆ పోస్టల్

మిగతా 3వ పేజీలో





## సర్వేలు ముగిసాయి..
# జోస్యాలు మిగిలాయి !

3 లో

ఎన్నికల్లో గెలుపోటములపై వైకాపా, కూటమి అభ్యర్థులు ఇప్పటివరకు సర్వేలతో లెక్కలు వేసుకుంటూ కాలం గడిపారు. ప్రస్తుతం సర్వేలు వదిలి. జ్యోస్యాల వైపు దృష్టి పెట్టారు. పోటీ చేసిన నేతలు జ్యోతిష్యులు ఎక్కడ ఉండా రంటే అక్కడికి పరిగెత్తుతున్నారు. హస్తాముద్రికలు చూపిస్తున్నాం. మా జాతకం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. జాతకులు చెప్పిన మాట విని ఎంతో కొంత సంతృప్తి చెంది వెళ్తున్నారు. జ్యోతిష్యానికి చింతకాయలు రాలుతాయా? యూట్యూబ్ ఛానల్స్ ఎవరికి తోచిన విధంగా వారు గెలుపు ఓటములను నిర్ణయించి ఊక దంపుడు ఉపన్యాసాలతో ప్రసారం చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రసారమైన సర్వేలో నిజం ఎంత? అని కొంతమంది అభ్యర్థులు పరిశోధిస్తున్నారు. ఏదేమైనా వాస్తవాలు తెలియాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే...

గుంటూరు జిల్లా
నేటి దినపత్రిక సూర్య బ్యూరో



వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి. పంటల సాగులో కూలీల ఖర్చులు తగ్గించి రైతుకు అదనపు ఆదాయం దక్కేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా సస్యరక్షణలో డ్రోన్లు ఉపయోగించబోతున్నారు. మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలపై మందులు పిచికారిలో డ్రోన్లు భాగస్వామ్యం కాబోతున్నాయి. 6 గంటల్లో 30 ఎకరాల పంటపై సస్యరక్షణ మందులు పిచికారి చేయబోతున్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చులు చేసి పెట్టుబడుల భారంతో నలిగిపోతున్న రైతాంగానికి భవిష్యత్తులో డ్రోన్ తో పిచికారి మేలు కలిగించబోతోంది. కీటక శాస్త్ర విభాగంలోని సీనియర్ శాస్త్రవేత్తలు డ్రోన్ పరికరం తయారీలో పాత్ర పోషిస్తున్నారు. ఒక కూలీ కి రోజుకు రూ. 400 ఖర్చు అవుతుండగా ఒక కూల్ చేసే పని పది నిమిషాల్లోనే డ్రోన్ పూర్తి చేస్తుంది...

గుంటూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య బ్యూరో

# సస్యరక్షణలో డ్రోన్లు

- పంట పొలాలపై పిచికారి డ్రోన్‌లు. మేలు
- ఖరీఫ్ లోనే విస్తృత పరిశోధనలు
- 6 గంటల్లో 30 ఎకరాల్లో పిచికారి

తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయాన్ని బయటపడేయాలి. రైతులు సేద్యం చేసి ఉరేసుకొనే స్థితి మారాలి. దీనికి ఆ?ధునిక వ్యవసాయం ఒక్కటే పరిష్కారం. దీని కోసం సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో (ఆర్ఏఆర్ఎస) ఈ రంగంలో గణనీయమైన విజయాలు సాధించింది. ఇందులో అతి ముఖ్యమైనది డ్రోన్లతో సస్యరక్షణ. దీని వల్ల భవిష్యత్తులో ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులకు ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. వ్యవసాయంలో పాత పద్ధతులు మారాలి. అప్పుడే రైతులు కొత్త సవాళ్లను అధిగమించగలరు. ఈ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేస్తున్నారు. వ్యవసాయంలో సస్యరక్షణ ఒక ముఖ్యమైన విషయం. ఇందులో కూలీల ఖర్చు భారీగా ఉంటుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక ప్రత్యేకతల

మిగతా 3వ పేజీలో



విష్ణుపురం వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

# పట్టాలు తప్పిన గూడ్స్

**గుంటూరు-సికింద్రాబాద్ మార్గంలో రైళ్లకు అంతరాయం**
**ఆలస్యంగా నడిచిన పలు రైళ్లు**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు–సికింద్రాబాద్ మార్గంలో నల్గొండ జిల్లా దామచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గుంటూరు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తోన్న గూడ్స్ రైలు పక్కకు ఒరిగిపోవడంతో రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో రైలు తక్కువ స్పీడ్‌లో ఉండటంతో డ్రైవర్ చాకచక్యంగా బ్రేక్‌లు వేసి మిగతా బోగీలు పడిపోకుండా జగ్రత్తపడ్డారు. దీంతో గుంటూరు – సికింద్రాబాద్ మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా తిరుగుతున్నాయి. శబరి ఎక్స్‌ప్రెస్‌ను మిర్యాలగూడలోనే నిలిపివేశారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను పిడుగురాళ్లలో నిలిపివేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

- భారత్ నుంచి అత్యధిక గ్రాంట్లు, రుణాలు పొందిన దేశంగా భూటాన్ నిలిచింది.
- చందమామ అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా కుంచించుకుపోతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏర్పడే సంకోచాలతో చంద్రుడి ఉపరి తలంపైనా ముడతలు పడుతున్నాయి. సాంకేతిక పరిభాషలో 'పీడన భ్రంశం'గా పిలిచే ఈ ముడతలు ప్రాథమికంగా చంద్రుడి భౌగోళిక స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. గత కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ మైనపు బొమ్మను న్యూయార్క్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ఆవిష్కరించారు.
- స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మనిషి మెదడులో విజయవంతంగా చిప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు పార్కిన్‌సన్ వంటి వ్యాధులను నివారించేం దుకు మాన వుడి మెదడులో చిప్ అమర్చినట్లు టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్ తెలిపారు.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తోషఖానా అవినీతి కేసులో కోర్టు 14 ఏళ్ల జైలుశిక్షను విధించింది.
- అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ చైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (74) మరోసారి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పటివరకు ఆ స్థానంలో ఉన్న స్పేస్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని బెర్నార్డ్ దక్కించుకున్నట్టు ఫోర్బ్స్ వెల్లడించింది.
- 115 దేశాలకు చెందిన క్యాన్సర్ రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. కేవలం 39 శాతం దేశాలు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మందిలో కొత్తగా క్యాన్సర్‌ను గుర్తించారు. 97 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు.
- గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) విండ్‌హెూక్‌లోని లేడీ పోహంబా ఆస్పత్రిలో కన్నుమూశారు.
- ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న మరణాల్లో 24% పర్యావరణ మార్పుల కారణంగానే జరుగుతున్నాయి అని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా చనిపోతున్న ప్రతి నలుగురు లో ఒకరు కాలుష్యం కారణంగానే అని తాజా సర్వే రిపోర్ట్ పేర్కొంది.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రాజధాని అబుదాబిలో సుమారు 27 ఎకరాల్లో ఏడు గాలి గోపురాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీఏపీఎస్ ఆలయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ దేవాలయం అరబ్ దేశాల్లోనేగాక మిడిల్ ఈస్ట్‌లోనే అతిపెద్ద దేవాలయం.
- వెయ్యి డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే మెటీరియల్‌ను కొరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసింది. విమాన యానం, అంతరిక్ష ప్రయోగాలు, సోలార్ ప్యానెల్ తయారీ.. తదితర వాటిల్లో కొత్త మెటీరియల్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. టంగ్‌స్టన్, నికెల్, టైటానియం నైట్రేడ్ లోహాలతో తయారైన ఈ కొత్త మెటీరియల్.. అత్యధిక వేడి, అతినీల లోహిత కిరణాల రేడియోషన్‌ను తట్టుకోగలదని పరిశోధకుల బృందం తెలిపింది.
- భారతీయులకు వీసా మినహాయింపు ఇచ్చే దేశాల జాబితాలో తాజాగా ఇరాన్ చేరింది.
- భారత్-మయన్మార్ మధ్య ఉన్న 1,643 కిలోమీటర్ల సరిహద్దులో కంచె ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు భారత హెూం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.
- ఆఫ్రికన్ దేశం జాంబియా కలరా కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. వేలాది మంది ప్రజలు ఈ అతిసార వ్యాధి బారినపడ్డారు.
- ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలలో భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.
- ఆస్ట్రేలియా సెనేట్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తిగా వరుణ్ ఘోష్ రికార్డు సృష్టించారు.
- పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ చరిత్ర సృష్టించింది. గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో కొత్త చరిత్రను లిఖించింది. బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఆమె నాలుగోసారి కైవసం చేసుకున్నది. గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో మిడ్‌నైట్స్ ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది.
- పాకిస్థాన్‌లో నేషనల్ అసెంబ్లీ, ప్రావిన్షియల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ రాలేదు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతు ఇస్తున్న స్వతంత్ర అభ్యర్థులు 93 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పాకిస్థాన్



ముస్లింలీగ్, నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ 75 సీట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పాక్ జనరల్ అసెంబ్లీలో 134 స్థానాల్లో మెజారిటీ అవసరం.

- పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు పీపీపీ, పీఎం ఎల్-ఎన్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. సంయుక్త మీడియా సమావేశంలో పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో-జర్దారీ, పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ (72) ప్రధాని పదవిని చేపడతారని చెప్పారు. పీపీపీ కో-చైర్మన్ అసిఫ్ అలీ జర్దారీ (68) దేశాధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలిపారు.
- అమెరికాలో న్యూయార్క్‌లోని తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారతీయ మూలాలున్న సంకేత్ జయేశ్ బల్సారా నియమితులయ్యారు.
- చిన్నారిపై లైంగిక దాడి జరిగిన కేసులో ఓ నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రతిపక్షాల విమర్శలతో ఆ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేశారు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వవిజేతలుగా నిలిచింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ మహిళల 66 కిలోల కేటగిరీలో భారత బాక్సర్ అరుంధతి , పురుషుల 48 కేజీలలో బరుణ్ సింగ్, రజత పతకాలు సాధించారు. పంగల్ 51 కిలోల పోరులో స్వర్ణ పతకం సాధించాడు. 57 కిలోల విభాగంలో సచిన్ పసిడి పతకం సాధించాడు.
- యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేశాధినేతల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. భారతదేశంలో 78 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటుండగా.. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో ప్రెసిడెంట్ మాన్యుయెల్ లోపేజ్ ఒబ్రాడోర్ నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 65 శాతం మంది ప్రజలు ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది తిరస్కరిస్తున్నారు. ఆ తర్వాత 63 శాతం రేటింగ్‌తో అర్జెంటీనా ప్రధాని జావీర్ మిలే మూడో స్థానంలో, 52 శాతం రేటింగ్‌తో పోలాండ్‌కు చెందిన డొనాల్డ్ టస్క్ నాలుగో స్థానం, స్విట్జర్లాండ్ ప్రధాని వియోలా అమ్‌హర్డ్ 51 శాతం రేటింగ్‌తో ఐదో స్థానంలో నిలిచారు. బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ జాబితాలో 11వ స్థానంలో నిలిచారు.
- ప్రపంచంలో తొలిసారిగా కలపతో తయారుచేసిన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా), జపాన్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ(జాక్సా) ప్రణాళికలు రూపొందించాయి.
- మెదడు సంకేతాల్ని చదివే ఒక స్మార్ట్‌బ్యాండ్‌ను తీసుకొస్తున్నట్టు ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించారు.
- ప్రపంచంలోనే అతి పొడవైన వ్యక్తి సుల్తాన్ కోసెన్(8 అడుగుల 2.8 అంగుళాలు), పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే(2 అడుగుల 0.75 అంగుళాలు) అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుర్కియేకు చెందిన సుల్తాన్, భారత్‌కు చెందిన జ్యోతి ఒక ప్రాజెక్టుపై చర్చించేందుకు కలిశారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.
- భారత సంతతి బ్రిటన్ పౌరుడు, మీడియా ప్రముఖుడు డాక్టర్ సమీర్‌షా 'బీబీసీ' చైర్మన్‌గా ఎంపికయ్యారు.
- భారతీయుల కోసం దుబాయ్ ఐదేళ్ల మల్టిపుల్ ఎంట్రీ వీసాను ప్రవేశపెట్టింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో సోషల్ మీడియాపై కొత్త చట్టాన్ని రూపొందించారు. 16 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఆ కొత్త బిల్లు ప్రకారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను వాడరాదు. ఆన్‌లైన్ వల్ల పిల్లల మానసిక స్థితి ప్రభావం పడకుండా ఉండేందుకు ఫ్లోరిడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.
- ఎలిజబెత్-2 రాణి వాడిన ఈ రేంజ్ రోవర్ కారును భారత వాణిజ్యవేత్త, పూనావాలా గ్రూప్ ఎండీ యోహాన్ పూనావాలా సొంతం చేసుకున్నారు.
- భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ.. చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు సమాచారం. ఫలితంగా ఇక్కడి సముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుంది. ఈ తరహా చైనా నౌకలు గతేడాది వరకు శ్రీలంకలో లంగరేశాయి. కానీ, ఈ సారి కొలంబో ఇందుకు అంగీకరించలేదు.
- పాకిస్థాన్ ప్రధానమంత్రిగా షెహబాజ్ షరీఫ్ రెండోసారి ఎన్నికయ్యారు. పాక్ జాతీయ అసెంబ్లీలో 336 మంది సభ్యులు గల సభలో పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్(పీఎంఎల్-ఎన్) అభ్యర్థి షెహబాజ్ షరీఫ్ 201 ఓట్లు సాధించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అభ్యర్థి ఒమర్ అయుబ్ ఖాన్‌కు 92 ఓట్లు వచ్చాయి. దీంతో పాకిస్థాన్ 24వ ప్రధానమంత్రిగా 72ఏళ్ల షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



- చైనాలో మరో అత్యాధునిక, సూపర్ సోనిక్ అల్ట్రా హైస్పీడ్ ట్రైన్‌ను అభివృద్ధి చేశారు . ఆకృతిలో రైలును పోలి, వేగంలో విమానానికి తీసిపోని ఈ ట్రైన్‌కు 'టీ-ఫ్లైట్'గా నామకరణం చేశారు. దీనికి చక్రాలు ఉండవు. ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ శక్తితో ట్రాక్‌పై గాలిలో తేలియాడుతూ నడుస్తుంది. వుహాన్ నుంచి బీజింగ్ (వెయ్యి కిలోమీటర్లు)కు అరగంటలో చేరుకొంటుంది. రైలుకు అవసరమైన శక్తిని సోలార్ ప్యానెల్స్ అందిస్తాయి. ఈ రైలు ప్రస్తుత వేగం గంటకు 623 కి.మీ అప్‌గ్రేడేషన్ అయ్యాక గంటకు 2 వేల కి.మీ వరకు ఉంటుంది. టీ-ఫ్లైట్ ప్రత్యేక ట్యూబ్ గుండా ప్రయాణిస్తుంది.
- వివిధ రంగాలలో చేపట్టిన దాతృత్వ కార్యక్రమాలకు ప్రముఖ దాత, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌కు ప్రతిష్ఠాత్మకమైన కేఐఎస్ఎస్ (కిస్) మానవతా అవార్డు-2023ను ప్రదానం చేసింది.
- గాజా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న 100 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా, 740 మంది గాయపడ్డారు.
- భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారం వరించింది.
- సీనియర్ పీఎంఎల్-ఎన్ నాయకురాలు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్(50) పంజాబ్ ప్రావిన్స్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారు
- ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మొహమ్మద్ సయ్యే రాజీనామా చేశారు.
- 'సజాతి ధ్రువాలు వికర్షించుకుంటాయి.. విజాతి ధ్రువాలు ఆకర్షించుకుంటాయి' అనేది ఇంతకాలంగా భౌతిక శాస్త్రంలో ఉన్న ప్రాథమిక సిద్ధాంతం. అయితే, ఇప్పుడు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు ఈ సిద్ధాంతం తప్పని రుజువు చేస్తున్నారు. సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నట్టు పరిశోధకులు తేల్చారు. ద్రావకంలో ఒకే రకంగా చార్జ్ చేసిన సజాతి కణాలు కూడా పరస్పరం ఆకర్షిస్తాయని తేలింది. ద్రావకం స్వభావం, ఆమ్లత్వాన్ని బట్టి ఇది ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. నీటిలో విజాతి కణాలు సమూహంగా ఏర్పడితే, ఇథనాల్‌లో సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నాయి. ఈ అధ్యయన వివరాలు నేచర్ నానోటెక్నాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



# ప్రతిభకు పట్టం కట్టిన మానవత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కొరిటాల ఇందిర శేషగిరి రావు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన బాల బాలికలను మరియు అందుకు తోడ్పాటు అందించిన పాఠశాలల యాజమాన్యాన్ని ఘనంగా సత్కరించారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్ నందు గల ఏపీ కాటన్ అసోసియేషన్ హాల్ లో డాక్టర్ నూతలపాటి అరవింద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఈ వి నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి సమాజంలో కేవలం విద్య ద్వారానే సరైన గుర్తింపు, గౌరవం లభిస్తుందని తెలియజేస్తూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రతి ఏటా 18 వేల రూపాయల వ్యక్తిగత విరాళాన్ని ప్రకటించారు. విశిష్ఠ అతిథిగా హాజరైన కొరిటాల ఇందిర శేషగిరి రావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత కె శేషగిరి రావు గారు మాట్లాడుతూ స్వదేశంపై గల మక్కువతో



సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవత అధ్యక్షులు పి విమలకుమారి సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చి దిద్దడంలో గురువులది ప్రధాన పాత్ర అని కొనియాడారు. డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో గుంటూరు పట్టణంలో ఆరు పాఠశాలల నుండి 590కి పైగా మార్కులు సాధించిన పది మంది బాల బాలికలకు కొరిటాల ఇందిర శేషగిరిరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రెండు వేల రూపాయల నగదు బహుమతితో పాటుగా జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా పలు విద్యార్థినీ విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించేందుకు కారకులైన పంతొమ్మిది పాఠశాలల నిర్వాహకులను జ్ఞాపిక మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు. రేట్ పెయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి నారాయణరెడ్డి ప్రతిభ కలిగిన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా 30 వేల రూపాయల ఆర్థిక బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. ఓ పండుగలా జరిగిన ఈ కార్యక్రమంలో మానవత కోశాధికారి టీవీ సాయిరాం, డైరెక్టర్లు రామబ్రహ్మం, బివిఎన్ మిత్ర, మహిళా విభాగం చైర్మన్ విజయలక్ష్మి, ఇతర సభ్యులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విచ్చేసిన అతిథులకు మరియు సన్మాన గ్రహీతలకు మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం కూడా జరిగింది.

# సర్వేలు ముగిసాయి.. జోస్యాలు మిగిలాయి !

- గెలుపు పై ఎవరికి వారే ధీమా
- అంచనాలకు అందని ఓటరు నాడి
- వ్యూహ ప్రతి వ్యూహాల్లో నేతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ఏపీలో చూస్తే గత మూడు నెలల నుంచి అనేక రకాల సర్వేలు ఊదరగొట్టాయి. సోషల్ మీడియా అంతా సర్వేల మయంగానే ఉంది. ఆశ మనిషిని బతికిస్తుంది. అదే శ్వాసగా నిలుస్తుంది. రాజకీయాలలో ఆశ కంటే మించిన పెట్టుబడి వేరేది లేదు. అందుకే రాజకీయ పార్టీలు ఆశతోనే జీవిస్తాయి. కౌంటింగ్ చివరి లెక్క వరకూ మేమే గెలుస్తామని నిబ్బరంగా ప్రకటించడం వెనక ధీమాతో పాటు వ్యూహాలూ ఉంటాయి. ఏపీలో చూస్తే గత మూడు నెలల నుంచి అనేక రకాల సర్వేలు ఊదరగొట్టాయి. సోషల్ మీడియా అంతా సర్వేల మయంగానే ఉంది. ఈసారి వచ్చినన్ని సర్వేలు గతంలో ఎన్నడూ లేవు అన్న మాట కూడా ఉంది. గల్లీ సర్వేల నుంచి ఢిల్లీ సర్వేల వరకూ యూట్యూబ్ లో సొంత చానళ్ళ నుంచి ప్రముఖ మీడియా చానళ్ల వరకూ సర్వేశ్వరులు మూడవ కన్నుతో చూసి మరీ ఏ పార్టీకి అధికారం వస్తుందో తమదైన రాజకీయాన్ని రంగరించి మరీ చెప్పేశారు. ఇలా ప్రీ పోల్ సర్వే పోస్ట్ పోల్ సర్వేలతో హుషారు చేసి కౌంటింగ్ ముందరకు వచ్చేసరికి అలసిపోయాయి. అదే సమయంలో జనాలకు కూడా సర్వేల మీద ఆసక్తి తగ్గిపోయింది. ఇపుడు ఇదే సరైన సమయం అన్నట్లుగా జోస్యాలు జోరు చేస్తున్నాయి. ఇపుడు జ్యోతిష్య పండితులు తెర మీదకు వస్తున్నారు. అలాగే గవ్వతో జోస్యం చెప్పే వారు వస్తున్నారు. సంఖ్యా శాస్త్ర నిపుణులు సీఎన్ లోకి ఎంటర్ అవుతున్నారు. ఇలా అందరూ కలసి జాతకాలు తేల్చుతున్నారు. ఫలానా పార్టీ గెలుస్తుంది అంబ పలుకుతోంది ఇదే అని నమ్మకంగా చెబుతున్నారు. మేము కనుక చెప్పింది తప్పు అయితే ఇక జోస్యాలు మానేస్తామని కూడా సవాల్ చేస్తున్న వారూ ఉన్నారు. గతంలో తాము చెప్పిన జోస్యాలు ఎంత ఫలవంతం అయ్యాయో కూడా సక్సెస్ ట్రాక్ రికార్డు చెబుతూ నమ్మకాన్ని పెంచేస్తున్నారు. గోచారాలు బాగున్నాయి కాబట్టి ఆయనే సీఎం అంటున్న వారు కొందరు అయితే ఫలానా స్థానంలో శని కోపంగా చూస్తున్నాడు కనుక ఆయనకు పదవీ యోగం లేదు అని మరో పండితుడు అంటున్నారు. ఈయనకు రాజయోగం లేదు ఈ జన్మలో సీఎం కాడు అని ఇంకో జోతిష్యుడు బల్ల గుద్దుతూంటే ఈయనకు తిరుగు లేదు ఇక జీవితకాలం పీఠం ఏలాల్సిందే అని మరొకరు అంటున్నారు. ఇపుడు కౌంటింగ్ కి కౌంట్ డౌన్ అవుతున్న వేళ ఈ జోస్యాల మీద రాజకీయ పార్టీలు విపరీతంగా నమ్మకాన్ని పెంచుకుంటున్నాయి. చిత్రమేంటి అంటే ఒకే నక్షత్రం, ఒకే నాయకుడు కానీ జోతిష్యం మాత్రం భిన్నంగా చెబుతుంది. ఒక పండితుడు అయితే ఇక రాజయోగం లేదు అంటే మరో జోతిష్య బ్రహ్మ అదేలా కుదురుతుంది. జెర్రి పోతులా ఆయన రాజయోగం జాతకంలో కనిపిస్తూంటేను అని గట్టిగా వాదిస్తున్నారు. ఇక సర్వేల మీద బోరు కొట్టిన వారు లేక నమ్మకం తగ్గించుకున్న వారు జోస్యాలనే హైలెట్ చేస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన క్యాడర్ సైతం తమకు అనుకూలమైన జోస్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ గెలుపు మాదే సుమా అని పూర్తి స్థాయిలో ఆనందాన్ని పొందుతున్నాయి. వీటిని చూసిన మేధావులు మంత్రాలకు చింతకాయలు రాలే కాలమా అని అంటున్నారు. అయితే ఎవరు ఏమనుకున్నా డూ ఆర్ డై అన్నట్లుగా పోరాడిన పార్టీలకు నేతలకు గుండెల్లో నూటొకటి కొడుతోంది. దాంతో తమకు మద్దతుగా ఏ చిన్న మాట వినవచ్చినా కొండంత ఊరటను పొందుతున్నారు. ఈ జోస్యాలు సర్వేలు అన్నీ కూడా కౌంటింగ్ కేంద్రం బయటే ఆగిపోతాయి అన్నది నిజం. అసలైన జాతకం ఈవీఎం చెబుతుంది. అదే మూడవ నేత్రం తెరచిన సర్వేశ్వరుడు. అదే అందరి నుదిటి రాతలు రాసే అపర జోస్యుడూ. సో అంతవరకూ వెయిట్ చేయాల్సిందే ఎవరైనా.

## పోస్టల్ బ్యాలెట్ టెన్షన్.. చెల్లియో...చెల్లకో...!

(మొదటి పేజీ తరువాయి)

బ్యాలెట్లు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అయితే ఫారం–13ఏలో అన్ని వివరాలతో పాటు ఆర్వో సంతకం కూడా ఉండాలని స్పష్టంగా పేర్కొంది. ఆ పోస్టల్ బ్యాలెట్లు అప్పుడే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఒకవేళ ఫారం–13ఏలో ఓటరు సంతకం, ఆర్వో సంతకం బ్యాలెట్ సీరియల్ నెంబరు లేకపోతే ఆ పోస్టల్ బ్యాలెట్ ను తిరస్కరించవచ్చు అని ఈసీ వివరించింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. %ఘాశ్రీంశీ =ఘుస% – షర్మిలకు కాంగ్రెస్ సీనియర్లు సినిమా చూపిస్తారా !? పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఈసీ జారీ చేసిన తాజా మార్గదర్శకాలను ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా జిల్లాల రిటర్నింగ్ అధికారులకు పంపించారు. దాంతో ఇపుడు పోస్టల్ బ్యాలెట్ లో చెల్లే ఓట్లు ఎన్ని చెల్లని ఓట్లు ఎన్ని అన్న కొత్త చర్చకు తెర లేస్తోంది. ఎందుకంటే పోస్టల్ బ్యాలెట్ వేసేది ఉద్యోగులు అయినా చెల్లని ఓట్లు కూడా గతంలో గణనీయంగా ఉన్నాయి. ఉదాహరణకు తీసుకుంటే 2019 ఎన్నికల్లో 2.95 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ హక్కు ఉపయోగించుకుని ఓటు వేస్తే అందులో అక్షరాలా 56 వేల 545 ఓట్లు చెల్లలేదు ..ఎందుకు చెల్లలేదు ఉద్యోగులు విద్యావంతులే కదా అంటే అక్కడే చాలా విషయాలు బయటకు వస్తాయి. ఓటు వేయాలన్న ఆత్రుతతో కొన్ని నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఇలా జరుగుతుంది అని అంటున్నారు. ప్రతీ పోస్టల్ బ్యాలెట్ మీద గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలి. అపుడే అది చెల్లుబాటు అవుతుంది. గతంలో అలా చెల్లకుండా పోయినవే అర లక్షకు పైగా ఉన్నాయి. గతంలో కంటే ఈసారి ఎక్కువ పోలింగ్ జరగడానికి పెరిగిన గడువు కారణం. దాంతో చివరి నిముషంలో ఓట్లు వేసిన వారు టెక్నికల్ గా తమ ఓటు చెల్లుబాటు అయ్యేలా ఎంతవరకూ చూసుకున్నారు అన్నది కీలకమైన ప్రశ్న. ఈసీ గైడ్ లైన్స్ లో ఆర్వో సంతకం తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. ఆర్వో సీల్ లేకపోయినా వాటిని ఓకే చేయమంది. మరి సంతకం లేకుండా ఓట్లు వేస్తే మాత్రం అవి చెల్లకుండా పోతాయన్న కంగారు ఉద్యోగులలో కంటే ఆ ఓట్లు తమకు అనుకూలం అనుకుంటున్న పార్టీలలో ఉంది. గతసారి రమారమి మూడు లక్షలకు పైగా ఓట్లు పోల్ అయితే అందులో 20 శాతం పైగా ఓట్లు చెల్లలేదు. ఈసారి నాలున్నర లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో ఎంత శాతం చెల్లుతాయి, ఎన్ని ఓట్లు తిరస్కరణకు గురి అవుతాయన్నది కూడా టెన్షన్ పెడుతోందిట. ఈసారి ఉద్యోగులే తమకు కేటాయించిన కేంద్రాలకు వెళ్లి ఓటింగ్ చేశారు. మరి ఈ కంగారులో ఆర్వో సీలు మరచినా సంతకం మరచిపోతేనే కొంప మునుగుతుంది అని అంటున్నారు. అయితే సంతకం లేకపోయినా ఆ ఓట్లను చెల్లుబాటు అయ్యేలా చూడాలని ఇంతకు ముందే కూటమి ఈసీని కోరింది. అయితే సీల్ వరకే వెసులుబాటు వచ్చింది. దాంతో ఎన్ని ఓట్లు ఈసారి చెల్లవు అన్నది కూడా ఆసక్తిని పెంచే విషయమే అంటున్నారు.

# సస్యరక్షణలో డ్రోన్లు

(మొదటి పేజీ తరువాయి)

వల్ల రైతులు వ్యవసాయంలో ఇబ్బందుల్లో ఉన్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చు చేసి పెట్టుబడుల భారం కింద నలిగిపోతున్నారు. దీనికి పరిష్కారంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డ్రోన్లను వినియోగించడానికి పరిశోధనలు చేస్తున్నారు. కొత్త వంగడాల రూపకల్పనలో, కొత్త వ్యవసాయ పనిముట్ల తయారీలో రాష్ట్రంలో కొన్ని వ్యవసాయ పరిశోధన ప్రాంతాలకు (ఆర్ఏఆర్ఎస్‌కు) దేశవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుసంధానంగా రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన పథకం కింద తక్కువ ఖర్చుతో డ్రోన్లను ఉపయోగించి, తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలోని పంటకు క్రిమిసంహారక మందులు స్ప్రే చేసేందుకు కొన్ని జిల్లాల్లో ప్రయోగాలు జరుగుతున్నాయి. ఆర్ఏఆర్ఎస్ అధికారుల నేతృత్వంలో కీటక విభాగం సీనియర్ శాస్త్రవేత్త ల ఆధ్వర్యంలో డ్రోన్ల వినియోగంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. 6గంటల్లో 30 ఎకరాలకు పురుగుమందులను డ్రోన్ వినియోగంతో ఏ సమయంలోనైనా, ఏ పంటకైనా సులభంగా స్ప్రే చేయవచ్చు. తక్కువ ఖర్చుతో.. అంటే ఒక కూలికి ఇచ్చే రూ.400తో ఒక ఎకరానికి కేవలం 10నిమిషాల్లో స్ప్రే పూర్తి చేయవచ్చు. డ్రోన్లతో అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రవణాలు, నీటిలో కరిగే ఎరువులను కూడ స్ప్రే చేయవచ్చు. కేవలం 6గంటల్లో 30ఎకరాల పంటకు స్ప్రే చేయవచ్చని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. సాధారణంగా ఎకరా పొలానికి పురుగు మందులు పిచికారి చేయాలంటే 200 లీటర్ల నీరు అవసరం. అయితే డ్రోన్ ద్వారా కేవలం 10నుంచి 14లీటర్ల నీరు మాత్రం సరిపోతుంది. ఏ పంట మీద అయినా సరే 2–3 అడుగుల ఎత్తులో పొలమంతా సమానంగా స్ప్రే చేయడం డ్రోన్‌లతోనే సాధ్యమని వెల్లడైంది. పిచికారిలో 95శాతం నీటిని, 95శాతం సమయాన్ని, 25–40శాతం మందు ద్రావకాన్ని ఆదా చేస్తూ, తద్వారా పెట్టుబడి ఖర్చును కూడ తగ్గించుకోవచ్చని రుజువైంది. మందు మోతాదు 4వంతు తగ్గడం వల్ల పర్యావరణానికి కలిగే కాలుష్యాన్ని కూడ నివారించవచ్చు. వరిలాంటి పంటల్లో కూడ సుడిదోమలాంటి మొండి పురుగులను డ్రోన్ పిచికారి ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చు. పురుగుల మందుల వాడకం ద్వారా రైతుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాల నుంచి తప్పించవచ్చు. వచ్చే ఖరీఫ్ నుంచి పూర్తిస్థాయి పరిశీలనకు ఏర్పాట్లు వచ్చే ఖరీఫ్‌లో ఆర్ఏఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే అన్ని పంటల క్షేత్రస్థాయి పంట పొలాల్లో డ్రోన్ ద్వారానే పిచికారి చేయాలని నిర్ణయించారు. విస్తృత పరిశోధనలు జరుగుతున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌లో సాగయ్యే వివిధ పంటలపై ఆశించే క్రిమి కీటకాల నివారణకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, తక్కువ నీటితో పురుగు మందుల పిచికారి చేసి రైతుల్లో అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. డ్రోన్ పనిచేసే విధానాన్ని కూడా శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. జీపీఎస్, ఆటో పైలెట్ సహాయంతో రిమోట్ ద్వారా లేదా ఎల్‌సీడీ మొబైల్‌లో అగ్రిమీట్ / అగ్రి అసిస్టెంట్ యాప్ ద్వారా ముందుగా పొలంపైన సెట్ చేసిన ఎత్తులో నిర్దిష్టమైన వేగంతో, నిర్దిష్టమైన దిశలో పిచికారి చేసేందుకు డ్రోన్‌కు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తారు. ప్రస్తుత మార్కెట్‌లో స్థాయిని బట్టి ఒక డ్రోన్ ధర రూ.3 నుంచి రూ.12 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. 12–16వేల ఎంఏహెచ్ లిథియం పాలిమార్ బ్యాటరీతో 10లీటర్ల డ్రమ్ము, ఒక జత బ్యాటరీతో డ్రోన్ బరువు 13 కేజీల వరకు ఉంటుంది. ఒకసారి ఒక జత బ్యాటరీతో ఒక ఎకరానికి కేవలం 10 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చు. సిగ్నల్ పోయిన, మందు అయిపోయాన, బ్యాటరీ తగ్గిపోయిన, పిచికారి పూర్తయినా డ్రోన్ మొదట ఉన్న చోటకే తిరిగి వస్తుంది. డ్రోన్ ద్వారా పిచికారి పూర్తి చేసినది, ఇంకా చేయాల్సింది, చేస్తున్న ప్రదేశాన్ని మొబైల్ యాప్‌లో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో చూడవచ్చు. దీన్ని సులభంగా వినియోగించడానికి వీలుగా ఒక పైలెట్ (ఆపరేట్ చేయడానికి, ల్యాండింగ్, డ్రోన్ తప్పిపోకుండా శాస్త్రీయ శిక్షణ పొందిన వ్యక్తి) రీచార్జ్ చేస్తూ, బ్యాటరీలు మార్చడానికి ఒక వ్యక్తి, మ్యాపింగ్ చేయడానికి ఒక వ్యక్తి అవసరం. దీన్ని వినియోగించే వ్యక్తికి ప్రభుత్వ క్లియరెన్స్‌తో పాటు డీజీసీఏ వారి నుంచి అనుమతి తప్పనిసరి.

**రైతులకు ఎంతో ఉపయోగకరం**

డ్రోన్ స్ప్రే రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం. డ్రోన్ వినియోగం ద్వారా పురుగు, తెగుళ్లు కనిపించిన వెంటనే పిచికారి చేసి వ్యాప్తిని అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మొక్కలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా, పొలంలో దిగకుండా దూరం నుంచే సమర్థవంతంగా పిచికారి చేయవచ్చు. డ్రోన్‌తో పిచికారి వల్ల యువతకు కూడ ఉపాధి దొరుకుతుంది. పరిశోధనల ఫలితాలను విశ్వవిద్యాలయానికి నివేదించిన అనంతరం స్థానికంగా రైతులకు డ్రోన్ స్ప్రే సేవలను బాడుగ రూపంలో అందించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## రూరల్ పీఎస్‌లో మాచర్ల ఎమ్మెల్యే తమ్ముని పై ఫిర్యాదు

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పై నోముల మాణిక్యారావు ఆదివారం ఫిర్యాదు చేశారు. వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన మాణిక్యారావు కుటుంబంపై పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అతని అనుచరులు దాడి చేశారంటూ ఫిర్యాదు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సొంత గ్రామంలో ఎన్నికల రోజు ఏజెంట్గా టిడిపి తరపున నోముల మాణిక్యాలరావు ఉన్నందుకు అతనిపై దాడి చేశారని అభియోగం.రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఎన్టీఆర్ జయంతి సందర్భంగా

## ఉచిత కంటి వైద్య శిబిరం



**తాడికొండ, మేజర్ న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని కంతేరు రోడ్డులో గల శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బండ్ల కోటేశ్వరావు మిత్రమండలి సారధ్యంలో మంగళగిరి ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో 92 మంది కంటి పరీక్షలు చేయించుకోనగా 31 మందికి శుక్లములు గుర్తించడం జరిగిందని వారికి ఉచిత బస్సు సౌకర్యంతో మంగళగిరి వద్ద ఎన్ఆర్ఐ హాస్పిటల్ తీసుకుని వెళ్లి ఆపరేషన్ చేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, దనేకుల హరిబాబు, కొలికిపూడి రమేష్, నూతక్కి సుబ్బారావు, ఉండవల్లి రాజేష్, కాశీంశెట్టి పున్నారావు, సదా, ఈదర రవి, షేక్ రఫీ, మక్బూల్, కొజ్జా సైదులు, తాయి కృష్ణారావు, మోహన్ రెడ్డి, స్కూల్ ఇంచార్జ్ రాయపూడి అనిల్, నీరుకొండ పెద్దబ్బాయి, ధనేకుల నాగేశ్వరావు, పెద్ది తిరుపతిరావు, ధనేకుల చిన్న, డాక్టర్ ఎం కీర్తన, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీసౌరభాలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మహతీ స్వరసుధ 24వ వార్షిక పంచమ సినీసౌరభాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ గాయకులు పత్రి నిర్మల సీహెచ్. రాజ్యలక్ష్మి, యం.డి. జరీనా, వై. హేమమాలిని, యన్. లక్ష్మీ, కె. ప్రద్యుమ్నసత్యోధ్భవి, జి. వీరయ్య, డి.టి. సాయిబాబా, వి.యస్. పోతరాజు, యస్. సాంబశివరావు, జి. శ్రీనివాసరావు, కె. వేణుగోపాలరావు, కె. రాజశేఖర్, కె. నారాయణలు తమ గాత్ర ధారణలో అలనాటి మేటి చిత్రాలలోని మధురగీతాలను శ్రావంగా ఆలపించారు. కీబోర్డుపై పి. ప్రసాద్, తబలాపై యం.బాబు, ప్యాడ్స్ పై బి. ప్రసాద్ వాయిద్య సహకారం అందించారు. కుమార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని కె. మదన్‌మోహన్ పర్యవేక్షించారు.

## డాక్టర్ ప్రజ్ఞచారికి స్వర్ణ కంకణ సత్కారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఏలూరులోని వైయం హెచ్ఎ కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం శ్రీశ్రీ కళా వేదిక నిర్వహించిన అంతర్జా తీయ పద్యకవి సమ్మేళ నంలో రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారికి స్వర్ణ కంకణ సత్కారం జరిగింది.ఉభయ తెలుగు రాష్ట్రాల పద్యకవుల నుండి మూడుసీసపద్యాలు సీసు పద్యం సంకలనంలోనికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు.డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారి కవి ధర్మం అనే శీర్షికన తన పద్యాలను సంకలనానికి పంపించారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక వారు కవులు రాసిన పద్యాలను సీస పద్య వైభవం కావ్యంగా ఆవిష్కరించారు. సీస పద్య వైభవం కావ్యవిష్కరణ సభలో అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, సమన్వయకర్త శ్రీమతి కొల్లి రమావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత,జాతీయ కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధి,వేద పండితులు డా.కావూరు శ్రీనివాస శర్మ,ఏలూరు జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీహరి కోటిచేతుల మీదుగా డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారికి జ్ఞాపిక ప్రశంసా పత్రము శాలువా స్వర్ణ కంకణముతో ఘనంగా సత్కరించారు.

# విజయవంతంగా కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** భారతదేశంలోనే తొలిసారిగా కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ (జెమ్ ఎంకే1)ని విజయవంతంగా నిర్వహించి ఆ ఘనతను మంగళగిరి రోటరీక్లబ్ సొంతం చేసుకుందని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 పీడీజీ అన్నె రత్నప్రభాకర్ కితాబిచ్చారు. స్థానిక వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గత సోమవారం ప్రారంభమైన మంగళకరం 2024 ప్రాజెక్టు పేరిట కృత్రిమ చేతుల ఉచిత పంపిణ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. వారం రోజుల్లో మొత్తం 251మంది దివ్యాంగ లబ్ధిదారులకు 265 కృత్రిమ చేతులను అందించారు. ఈ ప్రాజెక్టును ది హ్యాండ్ ప్రాజెక్టు-జర్మనీ, అసిస్ట్-చిలకలూరిపేట, మంగళగిరి రోటరీ కరవాలంబన ట్రస్టు సౌజన్యంతో మంగళగిరి రోటరీ క్లబ్ విజయవంతంగా నిర్వహించింది. సాయంత్రం మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు అందె రేవంత్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రత్నప్రభాకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ది హ్యాండ్ ప్రాజెక్టు వ్యవస్థాపకులు క్రిస్ గల్లీ నిపుణుల బృందం అంకిత భావంతో వారంరోజుల పాటు ఉదయం నుంచి రాత్రివరకు విశ్రాంతి లేకుండా దివ్యాంగ లబ్ధిదారులకు కృత్రిమ చేతులను అందించడంలో వారి కృషి ఎంతచెప్పినా తక్కువేనన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ క్లబ్ కు అనిల్ చక్రవర్తి అండ్ కో పెద్ద సంపదగా అభివర్ణించారు. అలాగే మంగళగిరి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అందె రేవంత్ తన వ్యాపార పనులను కూడా పక్కనపెట్టి కృషిచేశారని కొనియాడారు. మంగళగిరి రోటరీక్లబ్ ఈ ఏడాది డిజేబుల్డ్ వెల్ఫేర్ ఇయర్ రత్నప్రభాకర్ పేర్కొన్నారు. గ్లోబల్ హ్యాండ్ ప్రాజెక్టు అంబాసిడర్ కె.వి.మోహన్ కుమార్ మంగళగిరి రోటరీక్లబ్ టీమును ప్రత్యేకంగా అభినందించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ది హ్యాండ్ ప్రాజెక్టు వ్యవస్థాపకులు క్రిస్ గల్లీ మాట్లాడుతూ తాము గతంలో నిర్వహించిన శిబిరాలకు మిన్నగా మంగళగిరి రోటరీ క్లబ్ వారు చక్కటి ఏర్పాట్లు చేశారని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఎంతో సహాయ సహకారాలు అందించారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అతిథులుగా నగర ప్రముఖులు నన్నపనేని నాగేశ్వరరావు, వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ వి.తాతారావు, డీన్ డీవీ నరసింహం హాజరుకాగా, మంగళగిరి రోటరీ క్లబ్ సెక్రటరీ గాజుల శ్రీనివాసరావు, ట్రెజరర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ సర్వీస్ ప్రాజెక్ట్సు అందె మురళీమోహనరావు, ప్రాజెక్టు చైర్మన్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, రొటేరియన్లు పారేపల్లి నిరంజన్ గుప్తా, ప్రెగడ రాజశేఖర్, కౌతరపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుని వైద్య ఖర్చులకు సాయం

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలోని శ్రీ భద్రవతి సమేత భావనాఋషి స్వామి వారి ఆలయంలో స్థానిక పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం ఆంజనేయ కాలనీకి చెందిన మునగాల గోవర్ధన్ అనే చేనేత కార్మికుని దవడ సర్జరీ వైద్య ఖర్చులకు 33 వేల ఐదువందల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సంఘం ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి చేతుల మీదగా గోవర్ధనకు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గంజి రవీంద్రనాథ్, తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్, శలా సత్యనారాయణ పాల్గొన్నారు.





## తురకపాలెంలో పోలీసుల తనిఖీలు

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధి తురకపాలెం గ్రామంలో ఆదివారం పోలీసులు విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినారు. గుంటూరు సౌత్ డిఎస్పి మహబూబ్ బాషా మరియు నల్లపాడు సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు సరిగా లేని12 బైక్ లను సీజ్ చేసినారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ దృష్ట్యా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులను నిలువరిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడమే ధ్యేయం పని చేస్తున్న నల్లపాడు సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడమే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ రోజు ఎలాంటి గొడవలకు, ర్యాలీలు పాల్గొనవద్దని చెప్పారు.

# రాజకీయ నేతలకు రోల్ మోడల్ మండలి బుద్ధ ప్రసాద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

**వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి**



ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నేతలకు మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ రోల్ మోడల్ గా వుంటున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని సమాజాన్ని ముందుకు నడపాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీన అవనిగడ్డలో గాంధీజీ క్షేత్రంలో మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుప్రసిద్ధ సాహితీవేత్త కీర్తిశేషులు రమణ రచించిన వ్యాస రమణీయం ను మండలి బుద్ధ ప్రసాద్ కు అంకితం ఇచ్చినారు .వ్యాస రమణీయంను సుప్రసిద్ధ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మండలి బుద్ధ ప్రసాద్ తెలుగు భాష ఉద్యమ నేతయని, నిరంతరం సమస్యలపై అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను చూపే దిక్సూచి అని కొనియాడారు. నిస్వార్థంతో, నిజాయితీగా ప్రజల కోసం తపన పడే మహనీయులని కొనియాడారు. మంత్రిగా, ఉపసభాపతిగా, శాసనసభ సభ్యునిగా, అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పలు పదవులను అధిరోహి0చి వాటికి వన్నె తెచ్చి నారన్నారు .ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ రాజకీయాలు పవిత్రమైనవిగా ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి రాజకీయ వ్యవస్థ సరైన వేదిక అని అన్నారు. రాజకీయాలలో డబ్బు పాత్ర తగ్గి, నైతికతకు ప్రాధాన్యత పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో గజల్ మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ పూర్వ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కొప్పర్తి రాంబాబు, వివిఐటి వ్యవస్థాపకులు వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి పూర్ణ చందు, నవ్యాంధ్ర రచయితల సంఘం వ్యవస్థాపకులు టి.అరుణ, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తీ వీరాంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు రైతు నేస్తం కొసరాజు వెంకటేశ్వరరావు, దండమూడి సుమతి రామ మోహన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్టర్ రావెల సాంబశివరావు లతోపాటు వివిధ ప్రాంతాల నుండి తెలుగు భాష అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మండలి బుద్ధ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

# కౌంటింగ్ రోజు అల్లర్లు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు

## అడిషనల్ ఏఆర్ ఎస్పీ రామచంద్ర రాజు





సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

ఇటీవల ముగిసిన ఎన్నికలకు జూన్ 4న ఎన్నికల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ రోజు అల్లర్లకు అల్లర్లకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటా యని అడిషనల్ ఏఆర్ఎస్ పి.రామచంద్రరాజు హెచ్చ రించారు. ఆదివారం సత్తనపల్లి పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. అనం తరం తాలూకా సెంటర్లోనే కేంద్రీయ విద్యాలయం వద్ద పోలీసులు మాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిష నల్ ఎస్పీ మాట్లాడుతూ అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, 144 సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీ సులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా ఈ మాబ్ డ్రిల్ చేపట్టామని చెప్పారు.ఆందోళన కారులను కంట్రోల్ చేయుటకు మొదట హెచ్చరించి, వినకపోతే భాష్పవాయువు ప్రయోగం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించు కుంటూ లాఠీఛార్జ్, అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాని పక్షంలో ఫైరింగ్ వంటివి చేస్తామని వివరించారు. నియో జకవర్గానికీ అవసరాన్ని బట్టి టీములను నియమించినట్టు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచి వేసేం దుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్టు తెలి పారు. పట్టణ సీఐ శ్రీనివాసరావు,ఎస్సై సంధ్య, సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.





## ఘనంగా అంకాల పరమేశ్వరి తిరుణాల



ఈపూరు, మేజర్‌న్యూస్

మండలంలోని కొచ్చర్ల గ్రామంలో అంకాల పరమేశ్వరి అమ్మవారి తిరునాళ్ల ఆదివారం భక్తులు,గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పొంగించిన నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు మక్కెన మల్లికార్జునరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ రావు,ఈపూరు ఎస్ఐ షేక్ మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## డాక్టర్ లక్ష్మయ్య ఐఐటి,నీట్ స్కాలర్షిప్ టెస్టుకు అనుహస్పందన





వినుకొండ, మేజర్‌న్యూస్

భ్రమరా టౌన్ షిప్ లోని డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్,ఐఐటి,నీట్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కాలర్షిప్ టెస్ట్ కు అనూహ్య స్పందన వచ్చింది.ఆరవ తరగతి నుండి ఇంటర్ చదివేటందుకు ఆసక్తి వున్నా 200 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరై పరీక్ష వ్రాసిన అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాలను ఆసక్తికరంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ లక్ష్మయ్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పార వెంకట లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ వినుకొండ లో ఏర్పాటుచేసిన డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్,ఐఐటి,నీట్ అకాడమీ లో అత్యుత్తమ విద్యాబోధన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్సాహంగా విద్యాబోధన చేస్తున్నారు.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ,పర్యవేక్షణ ఉంటుందన్నారు.మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్య,వసతి సౌకర్యాలు ఉన్నాయన్నారు.వినుకొండ ప్రాంతం నుండి ఐఏఎస్, ఐపీఎస్, ఐఐటీయన్స్లు గా,డాక్టర్లుగా తయారుచేయడమే లక్ష్యంగా విద్యా సంస్థను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భాగవతుల రవికుమార్,కోడూరి శేషగిరిరావు,కొండ నాయక్,ఆర్యవైశ్య ప్రముఖులు ఎం కృష్ణ ఆంజనేయులు తదితర్లు తెలుగు పాల్గొన్నారు.

## మాదల పెట్రోల్ బాంబు కేసులో ఇద్దరు అరెస్టు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: నియోజవర్గంలోని మాదల గ్రామంలో ఇటీవల కార్డెన్ సెర్చ్ లో పెట్రోల్ బాంబులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.ఈ కేసులో పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేసినట్టు రూరల్ సర్కిల్ సిఐ రాంబాబు వెల్లడించారు.అదే విధంగా నకరికల్లు,రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తనపల్లి రూరల్ మండలంలోని 30 మంది పై రౌడీ షీట్స్ ఓపెన్ చేశామని తెలిపారు. ఎలక్షన్ కి ముందు బైండోవర్ కేసు నమోదు చేసిన వారిలో 44 మంది మరల ఎలక్షన్ గొడవల్లో పాల్గొన్నారని తెలిపారు.వారిలో 35 మందికి ముప్పాళ్ళ తాసిల్దార్ బాండ్ అమౌంటు గవర్నమెంట్ కి కట్టమని నోటీసులు ఇచ్చారన్నారు. అయితే 16 మాత్రమే హాజరయ్యారన్నారు.గుల్లపల్లి ఈవీఎం పగలగొట్టిన కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్టు చేసామని చెప్పారు. ఇంకా కొంతమంది తప్పించుకుని తిరుగుతున్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలియజేశారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘాను ఉంచి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. కౌంటింగ్ సమయంలో గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నదే తమ లక్ష్యంగా పెట్టుకున్నామని, కావున ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పూర్తి సహకారం అందించాలని సత్తెనపల్లి సర్కిల్ సిఐ యం.రాంబాబు కోరారు.

## దేవాదాయ శాఖ పరిధిలోని సాగుభూములకు కౌలు వేలం పాట

విసుకొండ, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పరిధిలోని దేవస్థానాలకు సంబంధించిన సుమారు 170 ఎకరాల సాగుభూమి బహిరంగ కౌలు వేలం పాట నిర్వహిస్తున్నట్లు వినుకొండ నియోజకవర్గ దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి కొల్లి హనుమంతరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.పట్టణంలో ని పాత శివాలయం వద్ద గల కోదండరామ స్వామి దేవాలయం లో ఈ నెల 28,29,30,వ తేదీల్లో ఉదయం 10 గంటలకు బహిరంగ కౌలు వేలం పాట నిర్వహించనున్నట్లు చెప్పారు.దేవాదాయ అధికారుల సూచన మేరకు కౌలు వేలం పాటలో పాల్గొన దలుచు వారు కౌలు దారవత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని సూచించారు.ఈ అవకాశన్ని నియోజకవర్గంలో ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నామన్నారు.



## పల్నాడులో కొనసాగుతున్న 144 సెక్షన్

పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్: పల్నాడులో నేటికి 14 రోజులుగా 144 సెక్షన్ కొనసాగుతోంది. పల్నాడులో దాదాపు వ్యాపారాలు బంద్ అయ్యాయి. కొన్నిచోట్ల పాక్షికంగా మాత్రమే వ్యాపారాలు జరుగుతున్నాయి. మరోవైపు కౌంటింగ్ ప్రక్రియకు సమయం దగ్గర పడుతున్న తరుణం జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. పల్నాడులోని అన్ని ముఖ్య నియోజకవర్గాల్లో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో కార్డెన్ సెర్చ్లు నిర్వహిస్తున్నారు. పల్నాడు భద్రత వ్యవహారాలను ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి, పల్నాడు ఎస్పీ మల్లిక గర్గ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# రాజకీయ పార్టీలు గెలుపోటములను సమానంగా చూడాలి

## ఆర్డ్ డి.ఎస్పీ వెంకటేశ్వరరావు

రెంటచింతల, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి ఫలితాల అనంతరం గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డ్ డి.ఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. రెంటచింతల మండలంలోని రెంటాల,పాలువాయి గేటు గ్రామాల్లో ఆదివారం నాడు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ (జూన్ 04)నేపథ్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామపెద్దలతో మాట్లాడారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉందని, ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చిన దాన్ని స్వాగతించాలని, రాజకీయ పార్టీలు గెలుపోటములను సమానంగా చూడాలని,కౌంటింగ్ తర్వాత ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన



వాతావరణంలో జీవించాలని, ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. సోషల్ మీడియా లో అవాస్తవాలను లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే వాటిపై చట్టమైన పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా యువత గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు దూరంగా ఉండాలని, అలా చేస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. యువత బైకులకు ఎక్కువ శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లు వాడి ఇతరులను ఇబ్బందులకు గురిచేసేలా నడపడం నేరమని, ఎవరైనా పెట్రోల్ బాటిళ్ల అధికమొత్తం లో నిల్వ ఉంచిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల అనంతరం శాంతి భద్రతల కు, ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని,అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వాహనాలు మొదలైన వాటివి గుర్తించుటకు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నారని, ఇంతకుముందు బైండోవర్ చేయ బడిన వారు బైండోవర్ నియమాలు ఉల్లంఘింస్తే సంబం ధిత ఎమ్మార్వో ద్వారా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని తెలి పారు.కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహ కరించాలని, ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగే అవ కాశం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ఈ సమావేశంలో సి.ఐ శివాజీ,పోలీస్ సిబ్బంది,కేంద్రబల గాలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మండవ వెంకటరామయ్యకు అభినందన సత్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మండవ వెంకట్రామయ్య, రమాదేవి దంపతుల 70 వసంతాల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని అభినందన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జి. వెంకట రాయుడు అధ్యక్షత వహించారు. సభలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, జి.వి. రాయుడు, సూర్యదేవర వెంకటేశ్వరరావు తదితరులు వేదపండితులు గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి, మాధవస్వామి ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు



పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలోనే టూ టౌన్ పోలీస్ స్టేషన్ డిఎస్పి సుధాకర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త జంగాల నేహెమియా పై కేసు నమోదు చేసామన్నారు. అతనిపై 158 153A..500.. 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు .

# ప్రతి ఒక్క కార్మికుడు ఆప్రాన్ ధరించండి

పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికులు ఈ ఆప్రాన్ ను ధరించాలని సదరు ఆప్రాన్ ను ధరించడం వలన మీరు పనిచేట టువంటి వార్డు ప్రజలు కూడా మనల్ని గుర్తించి ఇండ్లల్లో వద్ద ఉన్నటువంటి చెత్తను సులువుగా ఇవ్వగలుగుతారని లేకున్నట్లయితే ఎవరు మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల తెలియకపోవడం వలన కొన్ని సందర్భాలలో రోడ్లపై కూడా చెత్తను వేస్తూ ఉంటారు కనుక ఆప్రన్ ఉండడం వల్ల ప్రజల యొక్క బాధ్యతలను కూడా గుర్తు చేస్తుంది కనుక ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికులు తమకు



ఇచ్చినటువంటి ఆప్రాన్ ఒక బాధ్యతగా భావిస్తూ ధరించాలని తెలియజేశారు. సదరు కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ రామకోటయ్య గారు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ నాయక్ గారు పాల్గొన్నారు.

# ఘనంగా వీర్ల అంకమ్మ తల్లి కొలువులు





న్యూజండ్ల మేజర్ న్యూస్

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో వీర్ల అంకమ్మ తల్లి కొలువులు ఆదివారం భక్తులు,గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.కొలువుల సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగళ్లు పొంగించిన నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు మక్కెన మల్లికార్జునరావు కొలువుల సందర్భం గా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.కొలువుల సందర్భ ంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూజెండ్ల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాజకీయ నేతలకు రోల్ మోడల్ మండలి బుద్ధ ప్రసాద్: వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి

గుంటూరు, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ నేతలకు మాజీ మంత్రివర్యులు మండలి బుద్ధ ప్రసాద్ రోల్ మోడల్ గా వుంటున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని సమాజాన్ని ముందుకు నడపాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 26వ తేదీన అవనిగడ్డలో గాంధీజీ క్షేత్రంలో మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుప్రసిద్ధ సాహితీవేత్త కీర్తిశేషులు శ్రీ రమణ రచించిన వ్యాస రమణీయం ను మండలి బుద్ధ ప్రసాద్ కు అంకితం ఇచ్చినారు .వ్యాస రమణీయంను సుప్రసిద్ధ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మండలి బుద్ధ ప్రసాద్ తెలుగు భాష ఉద్యమ నేతయని, నిరంతరం సమస్యలపై అధ్యయనం చేస్తూ పరిష్కార మార్గాలను చూపే దిక్సూచి అని కొనియాడారు. నిస్వార్థంతో, నిజాయితీగా ప్రజల కోసం తపన పడే మహనీయులని కొనియాడారు.



మంత్రిగా, ఉపసభాపతిగా, శాసనసభ సభ్యునిగా, అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పలు పదవులను అధిరోహించి వాటికి వన్నె తెచ్చి నారన్నారు .ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ రాజకీయాలు పవిత్రమైనవిగా ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి రాజకీయ వ్యవస్థ సరైన వేదిక అని అన్నారు. రాజకీయాలలో డబ్బు పాత్ర తగ్గి, నైతికతకు ప్రాధాన్యత పెరగాల న్నారు. ఈ కార్యక్రమంలో గజల్ మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ పూర్వ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కొప్పర్తి రాంబాబు, వివిఐటి వ్యవస్థాపకులు వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి పూర్ణ చందు, నవ్యాంధ్ర రచయితల సంఘం వ్యవస్థాపకులు టి.అరుణ, కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు రైతు నేస్తం కొసరాజు వెంకటేశ్వరరావు, దండమూడి సుమతి రామ మోహన్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు లతోపాటు వివిధ ప్రాంతాల నుండి తెలుగు భాష అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మండలి బుద్ధ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

APPSC
TSPSC
పరీక్షల ప్రత్యేకం

# ఎదురుచూపులు వీడి.. ఎగ్జాంకి ప్రిపేర్ కండి..!

**ఎర్రటి ఎండాకాలం. సూరీడు నడినెత్తికి రాకముందే నడివీధులు నిప్పులు చెరుగుతున్నాయి. మధ్యలో అప్పుడప్పుడూ పలకరించి వెళ్ళే వేసవి మామిడి చిరుజల్లులు (మాంగో షవర్స్) (మొన్న ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో ఈ ప్రశ్న వచ్చింది) సరే, లోకంలో పాపం పెరిగినప్పటికినీ సృష్టిధర్మం ప్రకారం వానలు కురవవలసిందే. కాకపోతే ఎల్‌నినో ప్రభావం వల్ల సమయానికి ఋతుపవనాలు రాక రైతన్నలు, చెట్టూ, చేమా, పిట్ట పిచ్చుక, పశువులు వాన కొరకు ఎదురు చూస్తున్నాయి.**

ఇప్పుడు మనం చెప్పుకున్నవారు ఒక్కరే వానలకు ఎదురు చూడడం లేదు. ఇంకా చాతపక్షులు అని ఉంటాయి. అవి ఎంత దప్పికగా ఉన్నా కరిమబ్బుని పొడిచి పొడిచి నీళ్ళు తాగుతాయే తప్ప మరే ఇతర నీళ్ళు ముట్టుకోవు. అందుకనే మనందరికన్నా ఎక్కువగా వాన నీళ్ళ కొరకు చాతపక్షులు ఎదురు చూస్తుంటాయి. అవి ఎంగిలి పడిన తరువాతే మనకు వర్షం కురుస్తుంది.

**నిరంతరం ఎదురుచూపులే....**

నిజానికి మనిషి బ్రతుకు కూడా నిరంతరం ఎదురుచూపులే. పోటీ పరీక్షలు రాసే విద్యార్థులు ఐదేళ్ళు నోటిఫికేషన్‌ల కొరకు ఎదురుచూడాల్సి వచ్చింది. కష్టపడి ప్రిలిమ్స్‌ని గట్టెక్కించారు. తెలంగాణా రాష్ట్రంలో అయితే గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షలు రాయడానికి ఉద్యోగార్థులు ఇంకా ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

**విలువైన కాలాన్ని హరిద్దామా...?**

ఇక, ఆంధ్రప్రదేశ్‌లో అయితే కొంతమంది ఉద్యోగార్థులు ప్రిపరేషన్ సరిగ్గా చేయడం లేదు. ఎన్నికల ఫలితాల కొరకు ఎదురుచూస్తున్నారు. ఆ ఆలోచనలతో చదువుని పక్కన పెట్టేశారు. ఎన్నికల ఫలితాలూ వస్తాయి, నాయకులూ వస్తారు, పాలకులూ అవుతారు. అది అలా జరిగిపోతుంది. కానీ మనం ఈ మధ్య ఎదురుచూపులలో పడి విలువైన కాలాన్ని హరిద్దామా?

ప్రజాస్వామ్యంలో అందం ఏంటంటే, ఓటు వేసిన వారందరికీ తెలుసును తాము ఎవరికి ఓటు వేశామో! కానీ మళ్ళీ అందరూ కలిసి ఎవరు గెలుస్తారా అని ఎదురు చూస్తుంటారు. జరగవలసింది జరగక మానదు, ఫలితాలు అనే సినిమా కోసం ఇప్పటినుండి ఉన్న పనులు మానేసి ప్రేక్షకులు వీక్షకులు అవుతామంటే కుదరదుగ దండి. జనాలు ఎదురుచూస్తారులేండి... కానీ పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మనం ప్రిపేర్ కావాలిగదండి! ఒకసారి ఆలోచించండి.. ముందు మీరు చదవాలి.

**పరీక్ష వాయిదా పడుతుందా...?**

మళ్ళీ మనవాళ్ళు మరొకటి మొదలేశారు. ఎ.పి.పి. ఎస్.సి. గ్రూప్-2 మెయిన్స్ వాయిదా పడదా? అని. దీనికి ఎదురుచూపులే కావడం విశేషం. ఒకటి నిజం అవుతుందేమో? ప్రభుత్వం మారితే పరీక్ష కొద్దో గొప్పో వాయిదా పడవచ్చు. లేకపోతే జులై 28 ఖాయంగా జరగవచ్చు. కనుక ఎలక్షన్‌ల ఫలితాల కొరకు ఎదురు చూసి, పరీక్ష వాయిదా కొరకు ఎదురు చూస్తే జీవితం మొత్తం ఎదురు చూడవలసి వస్తుంది. అసలు పోటీ పరీక్షల్లో ఎదురుచూపులు వద్దు. ఏ రోజుకారోజు చదివి తీరవలసిందే.

జీవితంలో మనకు అత్యంత ముఖ్యమయిన వ్యక్తి కొరకు లేదా సంఘటన కొరకు ఎదురు చూస్తే తప్పు లేదు. ఆ వ్యక్తి వల్లనో లేదా ఆ సంఘటన వల్లనో మన మనసు సంతోషపడవచ్చు. అంతేకాదు ఇన్నాళ్ళు ఎదురు చూసాం, అమ్మయ్య ఇప్పటికి మనం అనుకున్నది జరిగింది అని ఆనందించవచ్చు. కానీ ఈ మొత్తం జర్నీలో మనం ఎంత ఆనందంగా ఉన్నామా లేదా అన్నది చాలా ముఖ్యం.

**సందేహాలు**



పోటీపరీక్షలకి ప్రిపేరయ్యే మీకు వందల సందేహాలు ఉంటాయి. ఈ సందేహాలతో జర్నీ చేస్తూనే, మరోపక్క ప్రిపేర్ అవుతుంటారు. ఆ సందేహాలలో అసలు జాబ్ వస్తుందా? అనేది మొదటి సందేహం. పేపర్ తేలికగా వస్తుందా? కఠినాతి కఠినంగా వస్తుందా? మరో సందేహం. పరీక్ష రద్దు అవుతుందా? ఇంకో సందేహం. పరీక్ష వాయిదానా? వేరొక సందేహం. ఈ సందేహాలను మూట కట్టి, అదిమిపట్టి, తొక్కినారతీసి, ఒకపక్కన పడేసి, సూటిగా సబ్జెక్టు ప్రిపరేషన్ చేయాలి. ఎవరయితే ఇలా చేయగలరో వారే విజేతలు అవుతారు.

**సందేహాలకి సమాధానం**

మీ సందేహాలకి నేను ఇపుడే సమాధానం చెపుతాను చూడండి.

**(1) అసలు జాబ్ వస్తుందా?**

- మీరు బాగా కష్టపడి లోతుగా చదివితే జాబ్ వచ్చి తీరుతుంది.

**2) పేపర్ కఠినంగా వస్తుందా? లేదా సులువుగానా**

- దానికి నా జవాబు మీరు, నేనూ దానికి జవాబు చెప్పలేం.కానీ విషయం (సబ్జెక్ట్)లోతుగా చదివినపుడు పేపర్ ఎలా ఉన్నా బాగా రాస్తారు.

**(3) పరీక్ష రద్దవుతుందా?**

- నా జవాబు - కాదు, రద్దు కాదు. రద్దు అనే సందేహం మీలో ప్రవేశిస్తే అసలు మీరు ప్రిపేరేషన్‌ని మానసికంగా సరిగ్గా చేయలేరు.

**(4) పరీక్ష వాయిదా పడుతుందా?**

- దీనికి ఇంతకుమునుపే జవాబు చెప్పుకున్నాం. కనుక సందేహాలు వీడి గట్టిగా మోత మోగిపోయే టట్లు చదవండి.

**అసలు పోటీ తక్కువే...**

సార్! ఉద్యోగాలు ఉన్నవే వేయి కదా! రాస్తుంది 90 వేల మందికి పైబడి కదా! మరెలాగ సారూ? అని మీరు అనవచ్చు. 90వేలమంది అనే అంకె మీకు పెద్దగా అనిపించవచ్చు. కానీ, ఇందులో గట్టిగా పోటీ ఇచ్చేవారు తొమ్మిది వేలమంది కూడా ఉండట్లేదు. అదీ కూడా ఒక్కో మార్కు తేడాతోనే జాబ్ కోల్పోతాం కనుక మీరు ఎంతగానో ఎదురుచూసిన గ్రూప్-2 మెయిన్స్ అయితే జరగబోతోంది. అలానే తెలంగాణలో గ్రూప్-2, గ్రూప్-1లు జరగబోతున్నాయి. సిద్ధంగా ఉండండి. ఎదురు చూడకండి. చదవండి.

బుద్ధుడన్నట్లు 'ఈ లోకంలో మనుషులు ఎల్లపుడూ ఏదోఒక దానికోసం ఎదురుచూస్తూనే ఉంటారు. అంటే కోరికలతో సతమత మవుతుంటారు' 'ఒకవేళ ఏవైనా ఎదురుచూపులు నెరవేరకపోతే ఆశ్చర్యపోవద్దు. దానినే మనం జీవితం అంటాం'. కానీ మనకు బతకడానికి వంద ఆప్షన్స్ ఉంటాయి. లోకంలో అందరూ ఏదో ఒక ఆప్షన్‌ని ఎంచుకొని బ్రతికేస్తున్నారు. కానీ అవకాశం ఉన్నపుడు మాత్రం అనుకున్న ఆప్షన్ కొరకు, సాధించే వరకు నిద్రపోవద్దు. ఇదెలాంటిదంటే 'ఈ ప్రపంచంలో నూటికి నూరుపాళ్ళు ఎవరినీ ఇష్టపడ లేము. కానీ నచ్చిన విషయాన్ని పంచుకొని, నచ్చని విషయాన్ని తెంచుకొని ముందు కు పోవల సిందే! మనుషులుగా జన్మిం చాము కదా!'



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

### ఇక్ష్వాకుల కాలంలో 'శ్రీ'లు ఎవరు? ఏమి చేసారు?

**1.శాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి మేనత్త. శ్రీశాంత మాలుడి సోదరి. ఈవిడ కుమార్తె శాంతిశ్రీని వీరపురుష దత్త వివాహం చేసుకున్నాడు. మేనత్తల కుమార్తెలను వివాహం చేసుకొనే ఆచారం ఈ వివాహంతోనే తెలుగునాట ప్రారంభమైంది.

**2.హార్మ్యశ్రీ:** వీరపురుషదత్తుడి మరో మేనత్త. ఈమె కుమార్తెలను కూడా వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు.

**3.చటిశ్రీ-బాపిశ్రీ:** వీరిరువురిని వీరపురుషదత్త పెండ్లి చేసుకున్నాడు. వీరిరువురు హర్మ్యశ్రీ కుమార్తెలు.

**4.అటవిశాంతిశ్రీ:** ఈమె వీరపురుషదత్తుడి సోదరి. ఈమె నాగార్జునకొండ వద్ద పారావతా విహారాన్ని పునరుద్దరించింది.

**5.కొండబలిశ్రీ:** వీరపురుషదత్తుడి కుమార్తె. ఈమె మహిషాశకులు అనే బౌద్ధశాఖ బిక్షువులకి నాగార్జున కొండవద్ద బౌద్ధ విహారం నిర్మించింది.

**6.బోధిశ్రీ:** ప్రాచీన తెలుగునాట మొట్టమొదటి బౌద్ధ బిక్షుణి. ఇక్ష్వాకుల భాండాగారికుడు బోధిశర్మకి మేనకోడలు. రేవంతుడనే అమరావతి వ్యాపారవేత్త బిడ్డ. ఈమె యవ్వన ప్రాయంలోనే బౌద్ధాన్ని పుచ్చుకొని బౌద్ధమతాభివృద్ధికి నాగార్జునకొండ వద్ద సింహళి బౌద్ధ విహారం నిర్మించారు. అనేక దానధర్మాలు చేసారు.

**7.ఎలిశ్రీ:** ఎహుబల శాంతమాలుడి మనవడు మరియు సేనాని ఎలిశ్రీ. ఇతను ఎహుబల శాంతమా లుడి 11వ రాజ్యపాలనాకాలంలో విజయపురి వద్ద సర్వదేవాధి దేవా లయం నిర్మించాడు. అంతేకాదు, ఏలేశ్వరం గట్టు అనే పట్టణాన్ని నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని కృష్ణానది దీవిలో ఈపట్టణం నిర్మించాడు. కానీ నాగార్జున సాగర్ నీళ్ళల్లో ఈ పట్టణం కలిసిపోయింది. అయితే ప్రస్తుతం ఎలిశ్రీ కట్టిన ఏలేశ్వరంలో కాత్యాయనీ సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయం పూజలందుకుంటున్నది.

**8. నొదుకశ్రీ:** ఇక్ష్వాకులలో చివరిరాజు రుద్రపురుష దత్తుడు. (2018 గ్రూప్-2లో ఇది అడిగారు) ఇతని కాలంలోని సేనాని పేరు నొదుక శ్రీ. ఇతను గుంటూరు జిల్లాలోని నాగులాపురంలో ఉన్న హలంపురస్వామికి భూదానం చేసాడు.ఈ పరంగా నొదుకశ్రీ పేరు గాంచెను. ఈ భూ దానాన్ని ఇతను తనరాజు రుద్ర పురుషదత్తుడి నాలుగవ పాలనా సంవత్సరాన చేయడం జరిగింది.

## సదస్సులు-సమావేశాలు

- కామన్‌వెల్త్ న్యాయవిద్యాసంస్థ కామన్వెల్త్ అటార్నీలు సొలిసిటర్ జనరల్స్ సదస్సు 2024 జనవరి 3న న్యూఢిల్లీలో జరిగింది.
- 2024 జనవరి 26న జైపూర్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోడీ చర్చలు జరిపారు. అంతరిక్ష, రక్షణ రంగాలలో పరస్పర సహకారంపై ఒప్పందాలు చేసుకున్నారు. 2026ను భారత్-ఫ్రాన్స్ సంయుక్తంగా ఆవిష్కరణల సంవత్సరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- ఉగాండా రాజధాని కంపాలాలో అలీనోద్యమ సదస్సు జరిగింది. కంపాలా సదస్సులో భారత-మాల్దీవుల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాల్దీవుల మంత్రి మూసా జమీర్ పాల్గొన్నారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 54వ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు జరిగింది. ఈ వేదిక ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- ఏషియన్ మెడిటెక్ ఇన్నోవేషన్ సదస్సును 2024లో హైదరాబాద్‌లో నిర్వహించారు.
- పదవ వైబ్రెంట్ సదస్సు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 2024 జనవరి 10న నిర్వహించారు. దీనిలో ప్రధాని మోడీతో పాటు యూఏఈ అధ్యక్షుడు షేక్. మహ్మద్ బిన్ జయీద్ అల్ సహ్యాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
- చిత్తడినేలలు- జీవవైవిధ్యం పై అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగింది.
- రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు రాజమహేంద్రవరంలో జరిగాయి.
- జనవరి 5-7వరకు అంతర్జాతీయ న్యూరోసైన్స్ సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు.
- 21వ బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత గ్రెగ్ సెమెంజాతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.
- కాన్‌స్టిట్యూషన్ & నేషనల్ యూనిట్ 2024 సదస్సును బెంగుళూరులో నిర్వహించారు.
- జి-20 శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జెనిరోలో జరిగింది.
- నదుల అనుసంధానంపై టాస్క్ ఫోర్స్ కమిటీ ఏప్రిల్ 19న న్యూఢిల్లీలో జరిగింది.
- ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశం న్యూయార్క్‌లో మార్చి 10న జరిగింది.
- నాలుగవ షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు మార్చ్ 19న న్యూఢిల్లీలో నిర్వహించారు.
- సూడాన్ కోసం అంతర్జాతీయ మానవత్వ సదస్సు ఏప్రిల్ 15న పారిస్‌లో నిర్వహించారు.
- వాతావరణ మార్పులపై నిర్వహించిన మేఘయాన్-24 సదస్సు మార్చి 28న కొచ్చిలోని సదరన్ నావెల్ కమాండ్‌లో జరిగింది.
- మొదటి భారత స్టీమ్ బాయిలర్ ఎక్స్‌పో 2024 గౌహతిలో మార్చి 7న జరిగింది.
- జియో పాలిటిక్స్, జియో ఎకనామిక్స్‌కు సంబంధించిన 9వ రైసినా డైలాగ్ న్యూఢిల్లీలో నిర్వహించారు. దీని ఇతివృత్తం చతురంగః కానిప్లిక్ట్, కాంటెస్ట్, కో-ఆపరేట్, క్రియేట్
- ఏడవ హిందూ మహాసముద్రాల సదస్సు ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో నిర్వహించారు.
- కామన్‌వెల్త్ లీగల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ (సిఎల్‌ఇఎ) - కామన్‌వెల్త్ అటార్నీస్ & సొలిసిటర్ జనరల్స్ కాన్ఫరెన్స్-న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్
- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఇఎఫ్) 54వ సదస్సు జనవరి 05-19 దావోస్‌లో నిర్వహించారు.
- యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ వార్షిక సమావేశం 2024 జులై 21-31 వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తారు.
- 2024 ప్రపంచ ప్రభుత్వాల సమావేశం- దుబాయ్ దీని ఇతివృత్తం భవిష్యత్ ప్రభుత్వాల నిర్మితి.
- 67వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ -లక్నో
- ఇండస్‌ఫుడ్ 2024 సమావేశం -గ్రేటర్ నోయిడా
- ఇంటర్నేషనల్ పర్పుల్ ఫెస్ట్ జనవరి 8-10 -గోవా.
- 58వ అఖిల భారత డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సదస్సు జనవరి 5-7వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగింది.
- యూత్ ఫర్ ఉన్నతి & వికాస్ విత్ ఏఐ సదస్సు న్యూఢిల్లీలో భారత్ మండపంలో నిర్వహించారు.

# మౌలిక వసతులేవి..?

## జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వద్ద సౌకర్యాలు కరువు

### ఎండ దెబ్బతో విలవిలలాడుతున్న ఉపాధి కూలీలు

### ప్రథమ చికిత్స కిట్టు కరువు

### పనుల దగ్గర నిలువ నీడ కోసం కనబడని టెంట్లు

### పట్టించుకోనిఅధికారులు





నూజెండ్ల మేజర్ న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఎండల నుంచి ఉపశమనం పొందటానికి అవసరమైన ఏర్పాట్లుచేయాలని చట్టంలో పేర్కొన్నా అలాంటి ఏర్పాట్లు ఎక్కడా జరగలేదు. పనికి వచ్చే స్త్రీలకు చిన్న పిల్లలు ఉంటే వారి రక్షణకు పని చేసే చోట తగిన ఏర్పాట్లు చేయాలి. కూలీలకు మంచి నీళ్లు అందు బాటులో ఉంచాలి, ఆ ఏర్పాటు లేవు. పని చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ప్రాథమిక చికిత్స చేయటానికి అవసరమైన పరికరాలతో పాటు మందులు ఉండాలని చట్టంలో చెప్పినా అవి కన్పించవు. ఫలితంగా కూలీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.పలక బలపం పట్టాల్సిన చిన్నారుల చేతులు ఉపాధి హామీలో మట్టి పనులు చేస్తూ వాడిపోతున్నాయి. నూజెండ్ల మండలంలోని లింగముక్క పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులకు ఎక్కువ సంఖ్యలో చిన్నారులే ఉన్నారు. బడికి వెళ్లాల్సిన పిల్లల చేత ఉపాధి హామీ పనులు చేయిస్తున్నారు. పెద్దవారితో కాకుండా పిల్లలతో పనిచేయించడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉపాధి హామీ పనులలో చిన్నారులతో పనిచేయించడమేంటని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



వినుకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని విఠం రాజు పల్లి గ్రామం వద్ద గల సాయి బృందావనం శాంతి ఆశ్రమ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు,గరే శివా రూపేష్‌ల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్పు పంచడం జరిగింది.అఖండ జ్యోతి ప్రదాత పూజ శ్రీ హిమాలయ గురుదేవుల చేతుల మీదుగా ఆదివారం చీకటీగల పాలెం మోడల్ స్కూల్ నందు పదవ తరగతి ఫస్ట్ క్లాస్‌లో పాసైన పేదవిద్యార్థులు తడికమల్ల పూజితకు ఇంటర్మీడియట్ చేరుటకు పదివేల రూపాయలు స్కాలర్షిప్పుగురూజీ చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో పెండ్యాల వెంకట మోహన్ రావు,పెండ్యాల పుల్లారావు,కొప్పు రావూరి సుధాకర్,పి సురేష్,భోగిపత్తి స్వామి,మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం బోర్డు ఎక్కడ...?

### నూజెండ్ల తహసీల్దార్ కార్యాలయంలో కనిపించని బోర్డు -అయోమయంలో అర్జీ దారులు






నూజెండ్ల మేజర్‌న్యూస్: అధికారుల నిర్లక్ష్యం అలసత్వం కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద అవసరమైన సమాచారం పొందాలంటే ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక అర్జీదారులు అవస్థలు పడుతున్నారు. నూజెండ్ల తహసీల్దార్ వారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఎక్కడ ఉందో... ఎవరిని అడగాలో తెలియక దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద అవసరమైన సమాచారం పొందాలంటే సంబంధిత కార్యాలయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. అందుకు అవసరమైన సమాచారం తెలిపే బోర్డును ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి. బోర్డుపై కార్యాలయం పౌర సమాచార అధికారి, సహాయ అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, హోదా, సెల్ నెంబర్లు కనబడవాలి. అయితే నూజెండ్ల తహసీల్దార్ వారి కార్యాలయంలో చాలా కాలంగా సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో అర్జీదారులు అయోమయానికి గురవుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద అవసరమైన సమాచారం అడిగేందుకు దరఖాస్తులతో వచ్చిన అర్జీ దారులకు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు కనిపించకపోవడంతో వారు దరఖాస్తు చేయకుండానే నిరాశతో వెనుదిరిగారు. అధికారులను, సిబ్బందిని అడిగిన వారు సరైన సమాచారం ఇవ్వలేదని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయాలన్న, అవినీతిని అరికట్టలన్న, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న ప్రజాస్వామ్యంలో విషయ పరిజ్ఞానం అవసరం అటువంటి సామాన్యుడి పాలిట పాశుపతాస్త్రమే సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ఇలాంటి చట్టం ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ అధికారులు వాటిని అమలు చేయకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని సమాచార హక్కు చట్టం బోర్డ్ ను కార్యాలయంలో ఏర్పాటు చేయాలని అర్జీ దారులు కోరుతున్నారు.

## పుష్పయాగం ... అతిథి దేవతలకు వీడ్కోలు .. రమణీయంగా కళ్యాణమూర్తికి పుష్పార్చన



దాచేపల్లి మేజర్‌న్యూస్: తంగెడ అవతలి ఒడ్డున పంచ నారసింహులు క్షేత్రాల్లోఒక్కటి అయిన స్వయంభువుగా కొలువై ఉన్న రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేతుడైన శ్రీ మట్టపల్లి లక్ష్మీ నృసింహ స్వామి వారికి బ్రహ్మోత్సవాలు అనంతరం మూలమూర్తులకు ఆదివారం ఉదయం దాట్ల కృష్ణంరాజు పిబివి ఆర్ గోపాలరాజు సమర్పించిన పుష్పాలతో అర్చకస్వాములు ఘనంగా పుష్పయాగం నిర్వహించారు. పుష్పార్చన వలన అతిథి దేవతలకు వీడ్కోలు పర్వాలతో, ప్రకృతి వైపరీత్యాలు నివారణ రాజ్యం సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతో, భూమిని రక్షించడానికి, మానవాళి వృక్షజాలం, జంతుజాలంని అన్ని విపత్తుల నుండి రక్షించడానికి , భగవంతుని శాంతింపజేయడానికి , బ్రహ్మోత్సవాల్లో ఈ పుష్పయాగం నిర్వహిస్తారని, అలయ చైర్మన్ మట్టపల్లిరావు విజయ్ కుమార్, ఈవో నవీన్, అర్చకస్వాములు, బ్రహ్మం చార్యులు, శ్రీనువాసచార్యులు, పద్మనాభచార్యులు, పణిభూషాణాచార్యులు, మార్తి లక్ష్మీ నృసింహమూర్తి తెలియజేసారు. రాత్రి కళ్యాణ మూర్తులు కు పవళింపు సేవ, ద్వాదశ సేవలు శృంగార డోలోత్సవము, భక్తులు నామస్మరణతో జరిగాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో పంచాహ్నికముగా వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారంగా అత్యంత వైభవోపేతంగా స్వామి అనుగ్రహముతో నిర్వహించామని, ఈ తిరు కళ్యామహోత్సవములో భక్తులు సుమారు 30 వేలు మంది పాల్గొన్నారని, అన్ని అలయ పాలకవర్గం అధికారులు తెలిపారు .

